వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 09 నవంబర్ 2023


## నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు డికేటి భూములు పంపిణీ చేయాలని ఆర్డీవోకు వినతి పత్రం

**జమ్మలమడుగు, నవంబరు 8, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు మండలం గడికోట రెవెన్యూ గ్రామ పరిధిలోని నేరెళ్లకోన సమీపంలో సర్వే నంబరు 234లో ఎస్సీ, ఎస్టీ కులాల వారికి డికేటి భూములు పంపిణీ చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ కులాల వారికి భూ పంపిణీ చేయాలని జాతీయ మరియు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు అర్జీలు సమర్పించగా స్పందించిన కమిషన్లు నిరుపేద ఎస్సీ, ఎస్టీ కులాల వారికి భూ పంపిణీ చేయాలని కలెక్టరుకు, తహసీల్దారుకు సిఫార్సులు చేసినా ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా నాయకురాళ్లు నాగస్వరం గోవిందమ్మ, నాసరీ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పొలతల మల్లేశ్వర ఆలయం

### నూతన ఛైర్మన్‌గా నాగమల్లారెడ్డి ప్రమాణస్వీకారం

**పెండ్లిమర్రి, నవంబరు 8, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం పొలతల మల్లేశ్వరాలయం నూతన ఛైర్మన్‌గా బుధవారం నాగమల్లారెడ్డి పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి, సి.కె.దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజు లరెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ ప్రమాణ స్వీకారానికి జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు మేయర్ కె.సురేష్‌బాబు, జడ్పీఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బాలయ్య, మండల ఆలయ ఈవో శ్రీనివాసులు, మండల కన్వీనర్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. పొలతల ఆలయాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తానని నూతన ఛైర్మన్ అంబటి నాగమల్లారెడ్డి తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు

# కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు





**రాయచోటి, నవంబరు 8, ప్రభాతవార్త:**

ఈనెల 9న రాయచోటి జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అధికారులతో కలిసి గురువారం ఉదయం రాయచోటి జిల్లా కేంద్రంలో సీఎం పర్యటించే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. హెలీప్యాడ్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని, హెలీప్యాడ్ నుంచి సీఎం వెళ్లే రహదారి పొడవునా బారికేడ్లు ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, ఆర్డీవోలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళీ, తహసీల్దార్ హేమంత కుమార్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత : జిల్లా ఎస్పీ కృష్ణారావు

**రాయచోటి, నవంబరు 8, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేడు రాయచోటి పర్యటన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు పరిశీలించారు. పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం హాజరవుతున్న రాజధాని ఫంక్షన్ హాలు, అభి ఫంక్షన్ హాలు, హెలీప్యాడ్ కాన్వాయ్, ట్రాఫిక్ మళ్లింపు, మరియు వీఐపీల వాహనాలు నిలిపి ప్రాంతాలలో ఎలాంటి భద్రత చర్యలు తీసుకోవాలి అన్న విషయాలను పోలీసు అధికారులకు సూచించారు. పర్యటన సందర్భంగా పోలీసు పటిష్ట భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ డా.వీబీరాజ్‌కమల్, రాయచోటి టౌన్ డీఎస్పీ, ఏఆర్‌డీఎస్పీ, ఎస్‌బీసీఐ, ఇతర పోలీసు అధికారులతో కలిసి పోలీసు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పోలీసు ఉన్నతాధికా రులతో సమావేశమై ఎటువంటి భద్రతా చర్యలు చేపట్టాలన్న విషయాలను పోలీసు అధికారులకు సూచించారు.

## వైకాపా ప్రభుత్వంలో

# వడ్డెర్లకు సముచిత స్థానం

### వడ్డెర్ల కోరికలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తాం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**పీలేరు, నవంబరు 08 ప్రభాతవార్తః**




వడ్డెర్లకు వైకాపా ప్రభుత్వంలోనే సముచిత స్థానం దక్కిందని ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వేర్‌హౌస్ గోదాము ప్రాంగణంలో వడ్డెర్ల చైతన్య సభ వేర్‌హౌస్ గోదాము ప్రాంగణంలో వడ్డెర్ల చైతన్య సభ వైర్‌హౌస్ గోదాము కార్పొరేషన్ డైరెక్టర్ పూజారి నాగరాజమ్మ పీలేరు ఏఎంసీ ఛైర్మన్ చంద్రగిరి యల్లయ్య ఆధ్వర్యంలో వడ్డెర్ల సమావేశం నిర్వహించారు. ఈసభకు ముఖ్య అతిథులుగా వడ్డెర కుల సంఘ నాయకులతో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి విచ్చేశారు. ఈసందర్భంగా వడ్డెరకుల కుటుంబాలకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేయాలని రాజకీయంగా అవకాశాలు కల్పించాలని ప్రతి ఒక్కరికి ఇంటి జాగాలు మంజూరు చేయాలని ఆరోగ్య ప్రమాదం బీమా అందించాలని కోరారు. వీటిపై స్పందిస్తూ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రతి అంశాన్ని రానున్న అసెంబ్లీ సమావేశంలో క్యాబినేట్ దష్టికి తీసుకెళ్తానని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తక్షణం వడ్డెర కమ్యూనిటీ సమావేశ భవనానికి స్థలం మంజూరు చేస్తూ నిర్మాణానికి ఎంపీ మిథున్‌రెడ్డి రూ.10లక్షలు ఆర్థికసాయం ప్రకటించినట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో వడ్డెర కులసంఘం నాయకులు, కుటుంబ సభ్యులు హాజరవడంతో చైతన్య సభ విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. వడ్డెర్ల చైతన్య సభ విజయవంతం చేయడానికి పులివెందుల, కదిరి, రాయచోటి, తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వడ్డెర్ల సంఘం నాయకులు, కార్యకర్తలు పీలేరు నియోజకవర్గంలోని వడ్డెర్ల హాజరై చైతన్యసభను విజయవంతం చేసినందుకు నిర్వాహకులు కతజ్ఞతలు తెలిపారు.

## ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### - రూ.18లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణ భూమి పూజలో ఎమ్మెల్యే



**రామాపురం, నవంబరు 8, ప్రభాతవార్త**

ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో రూ.18లక్షలు ఎంపీ మిథున్‌రెడ్డి ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆర్‌టీసీ బస్ షెల్టర్ నిర్మాణ పనులకు జరిగిన భూమి పూజలో బుధవారం శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రమైన రామాపురంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రయాణికులు, ప్రజల కోరిక మేరకు బస్‌షెల్టర్‌ను నిర్మిస్తున్నామన్నారు. బస్ షెల్టర్‌లో మౌలిక వసతులతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతగా త్వరితగతిన పూర్త చేయాలని అధికారులకు శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. బస్ షెల్టర్ నర్మాణానికి సహకరంచిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలకు మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, సర్పంచ్‌లు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ సత్యా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కడప జిల్లాల్లో

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

**రాజంపేట అర్బన్, నవంబరు 8 ప్రభాతవార్త**




కడప ఉక్కు పరిశ్రమ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి పిలుపు మేరకు బుధవారం జరిగిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. పిడిఎస్‌యు, ఎస్‌ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ సంఘాల పిలుపు మేరకు విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. యువతకు ఉపాది కావాలంటే కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడమే మార్గమని విద్యా సంఘాల నేతలు పేర్కొన్నారు. పోరాడి అయినా ఉక్కు పరిశ్రమ సాధించుకునేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కోసం 32 మంది ప్రాణ త్యాగాలు చేశామని గుర్తు చేశారు. అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వాలు ఈ శాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ వైపే మొగ్గు చూపడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. రా ష్ట్ర ప్రయోజనాలకంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. రెండుసార్లు ఉక్కుపరిశ్రమకు శంకుస్థాపన చేసినా పురోగతి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాయలసీమలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ఎఐఎస్ఎఫ్ నాయకులు మహ్మద్, విద్యార్థి సంఘాల నాయకులు పృథ్వీ, సాధిక్, లోకేష్, గోవర్ధన్, చెంగయ్య, గౌరిశంకర్, హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

**పీలేరు, నవంబరు 08 ప్రభాతవార్తః**

విశాఖ స్టీల్ ప్లాంటు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్‌కు పిలుపు నివ్వడంతో పీలేరు పట్టణంలో ప్రయివేటు విద్యాసంస్తలు ముందస్తుగా సెలవులు ప్రకటించడం జరిగింది. ప్రభుత్వ విద్యాసంస్థలు తరగతులు బహిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా అన్నమయ్య జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలో అదికారంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో 72 మంది కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు ఏడు మంది ఎంపీలు రాజీనామాలు చేసి 32 మంది విద్యార్థులు బలిదానాలతో దాదాపు 25 గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా 25 వేల ఎకరాలు భూములు ఇచ్చి సాధించుకున్న విశాఖ స్టీలు ప్లాంటును ఆదానికి జిందాల్‌ను కట్టబెట్టే ప్రయత్నం చేస్తుండడంతో అక్కడ పనిచేస్తున్నటువంటి కార్మికులు రిలే నిరాహార దీక్షలు నేటితో 100 రోజులు పూర్తైన సందర్భంగా వారికి సంఘీభావంగా బంద్ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రతిపక్షంలో ఉన్న తెదేపా, జనసేన, మూడు పార్టీలు కూడా బీజేపీకి కొమ్ముకాస్తూ రాష్ట్ర ప్రయోజనాలు పక్కన పెట్టే పరిస్థితి ఉందన్నారు. కేంద్ర విభజన హామీలు అమలు చేయకుండా ఉన్నా కూడా నోరు మెదపలేని పరిస్థితుల్లో ఈపార్టీలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డీబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అభిరామ్ నాయకులు కిరణ్, చరణ్ పాల్గొన్నారు.

**జమ్మలమడుగు, నవంబరు 8, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా జరిగే అన్ని విద్యా సంస్థల బంద్‌ను అన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో చేసి ఈ బంద్ జమ్మలమడుగు, మైలవరం, ముద్ద నూరు మండలాలలో విజయవంత మైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు రాష్ట్ర బంద్ గురించి వివరించిన అనంతరం విద్యార్థులు తరగతి గదుల నుంచి వాకౌట్ చేసి విద్యార్థి, యువ జన సంఘాల బంద్‌కు మద్దతు తెలిపారు. అనంతరం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తులసీ, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రఘురాముడు, హుసేన్ మియా, గౌస్, ఇషాద్ అహ్మద్ బాబా బాషా, సన్నీ, చరణ్, పవన్, డీవైఎఫ్ఐ పట్టణ నాయకులు గౌస్, అంజి, నరసింహా,సూరి,రాఘవ, విద్యార్థులు పాల్గొన్నారు.






# అంగళ్ళులో అక్రమ లేఅవుట్లు

### -కన్వర్సన్ రుసుం కట్టని రియల్టర్లు
### -కొన్ని లేవుట్లపైన అధికారుల ప్రేమ

**కురబలకోట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

కురబలకోట మండలం అంగళ్ళు గ్రామ పంచాయితీ పరిధిలోని సర్కార తోపులో అక్రమ లేఅవుట్లు కొకోల్లగా వెలిశాయి. ఒక్క లేవుటు కన్వర్షన్ అప్రూవల్ పొందలేదు. అయినా రియల్టర్లు ప్లాట్లు వేసి ఇష్టానుసారం కొనుగోలు చేస్తున్నారు. అంగళ్ళు పరిసర ప్రాంతాల్లో రియల్టర్లు అక్రమ లేవుట్లు వేసి లక్షలాది రుపాయలు దండుకొంటున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే రియల్టర్లు ఇష్టానుసారం ప్లాట్లను విక్రయిస్తున్నారు. అధికారులు మాత్రం కొన్ని లేవుట్లపైన ప్రేమ చూపుతూ చూసీచూడనట్లుగా వదిలివేస్తున్నారు. మరికొన్ని లేవట్లలో బోర్డులు ఏర్పాటు చేసి ఈ లేవుట్లలో ప్లాట్లు కొంటే చెల్లుబాటు కావంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మరికొన్ని లేఅవట్లలో ఏ మాత్రం పట్టించుకోకుండా వదిలివేశారు. అధికారులు పట్టించుకొని లేవుట్లలో రియల్టర్లు ఇష్టానుసారం ప్లాట్లను విక్రయించారు. రైతుల వద్ద తక్కువ రేట్లకు కొనగోలు చేసి రైతులకు ఇవ్వాల్సిన మొత్తాన్ని ఇవ్వకుండా పోలీస్‌స్టేషన్‌ల్లో పంచాయితీలు పెడుతున్నారు. అంగళ్ళు గ్రామ పంచాయితీ అందరికి కేంద్ర బింధువుగా ఉంటుంది. ఇక్కడ మూడు ఇంజనీరింగ్ కళశాలలు, డిగ్రీ, పిజి, ఎంబిఏ, ఎసిఏ, బిఈడి, కళాశాలలు ఉండడంతో పాటు పలు వ్యాపార లావాదేవీలకు అంగళ్ళు కేంద్ర బిందువుగా ఉంటుంది. దీంతో అంగళ్ళు పరిసర ప్రాంతాల్లో సర్కారుతోపు మదనపల్లె పట్టణానికి సమీపంలో ఉండడంతో భూములకు రెక్కలు వచ్చాయి. ఎకరా భూమి రూ.కోటి నుంచి 2కోట్ల వరకు అమ్ముడుపోతోంది. కొంతరు రియల్టర్లు, దళారులు ఎకరాభూమి భూ యజమానుల నుంచి 40లక్షలు కొనుగోలు ప్లాట్లువేసి ఒకొక్క ప్లాటు కుంట రూ.30లక్షల చొప్పున అమ్ముతున్నారు. దీంతో అంగళ్ళు సమీప ప్రాంతాల్లోని భూములు మరింత ధరలు పలుకుతున్నాయి. దీంతో బయట ప్రాంతాల్లోని రియల్టర్లు అంగళ్ళులో భూములను కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేశారు. తగాదా భూములను కూడా కొనుగోలు చేసి విక్రయాలు జరపడం జరుగుతోంది. గతంలో భూతగాదాలకు సంబంధించి ఘర్షణలు సైతం జరిగాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి రియల్టర్లకు కౌన్సిలింగ్‌లు కూడా ఇవ్వడం జరిగింది. ఇక పంచాయితీ, మండల పరిషత్ అధికారులు కొన్ని వెంచర్లకు మాత్రమే బోర్డులు ఏర్పాటు చేసి మరికొన్ని వెంచర్లను చూసి చూడనట్లు వదిలివేశారు. అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి అన్ని వెంచర్లను సమానంగా చూడాలంటూ పలువురు కోరుతున్నారు. కొన్ని వెంచర్లలో రియల్టర్లు కన్వర్షన్ రుసుం చెల్లించకపోయినా అధికారులు పట్టించుకోక పోవడంపై పలు విమర్శలు వినపడుతున్నాయి. కురబలకోట, అంగళ్ళు గ్రామాలు చింతపండు వ్యాపారానికి రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందాయి. దీంతో వ్యాపారాలు ఎక్కువుగా జరుగుతుండడంతో ఇక్కడ భూములకు కూడా అధిక ధరలు వచ్చాయంటూ పలువురు చెబుతున్నారు.

## నేటి నుండి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి




**ప్రొద్దుటూరు నవంబర్ 8, ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నేటి నుండి డిసెంబర్ 30 వరకు వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సీఎం జగన్ మరో సారి వైసీపీ నాయకులను, గృహసారదులు, అధికారులను ప్రజల వద్దకు పంపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం జగన్ ఎందుకు తిరిగి సీఎం కావాలి అని ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం దీని ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమం 40 రోజుల పాటు జరగనుందని వివరించారు. కార్యక్రమం నేడు ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని చౌడురు గ్రామం, పట్టణ పరిధిలోని 13వ సచివాలయ పరిధి లో మొదటగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు జడ్పిటిసి ఎంపీటీసీలు వాలంటీర్లు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా ఎంత ప్రయోజనం పొందారో ప్రజలకు వివరిస్తారన్నారు. అనంతరం స్థానిక నాయకులు వైసిపి జెండా ఎగురవేస్తారని తెలిపారు. గ్రామంలోని అన్ని కులాలు, మతాలు రైతులు రిటైర్డ్ ఉద్యోగులు తదితర వర్గాలను సమీకరించి వైసీపీ నాయకుల ఇంట్లో భోజనాలు ఏర్పాటుచేసి సహ భక్తి భోజనం చేస్తారన్నారు. అలాగే వారితో జగన్ ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకుంటారన్నారు. అనంతరం స్థానిక నాయకుడు ఇంట్లో బస చేస్తారన్నారు. ఒకొక్క గృహ సారథి రోజుకు 10 కుటుంబాలను మాత్రమే కలిసి ప్రభుత్వ హయాంలో అందిన లబ్ధి గురించి వివరించాలని సూచించారు. ఇంటికి జరిగిన మేలు, లబ్ధి వివరించి స్టికర్ అతికించాలని, ఇది పాలనను ప్రజలకు వివరించే ప్రయత్నం, అలాగే టిడిపి మోసకారి హామీలను ప్రజలకు గుర్తు చేసే కార్యక్రమం అని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని అట్టి కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పునాదులపై జగన్ పరిపాలన

– తాంతియా కుమారి



కడప వైద్యవిభాగం, నవంబరు 8, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ పునాదులపై జగన్ పరిపాలన చేస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతియా కుమారి అన్నారు. బుధవారం కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో వంట గ్యాస్ సిలిండర్ రూ.410కి సరఫరా చేయగా మోదీ ప్రభుత్వం రూ.1000 దాటించారన్నారు. జగన్ పాలనలో మద్యం ఏరులై పారుతోందని తాగు బోతులు మహిళల తాళిబొట్లు తాకట్టు పెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. అరాచక ఏపీ అయ్యిందని అఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల పాలనను మించిపోయిందన్నారు. అమ్మఒడి నాన్న బుడ్డీకి చాలడం లేదని, అలాగే రైతులు అన్ని విధాలా నలిగిపోతున్నారన్నారు. దేశాన్ని మోదీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని గత ప్రభుత్వాలు సంపాదించిన ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను మోదీ అమ్మకానికి పెట్టారని విమర్శించారు. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఎల్ఐసీ లాంటి సంస్థలను అమ్మకానికి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన చారిత్రక ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి శ్యామలమ్మ, మాజీ సేవల ఛైర్మన్ షేక్ గౌసియా, నగర అధ్యక్షురాలు లావణ్య, నాగరాణి, మల్లికాబేగం, లోకేశ్వరి, గౌరీదేవి, జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పొట్టిపాడు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## న్యాయం కావాలి..

కడప కార్పొరేషన్, నవంబరు 8, ప్రభాతవార్త



సాయిపేట ఆల్ఫా స్కూలు దగ్గరలో ఉండే మా ఇంటి ప్రహరీ గోడను అన్యాయంగా కూల్చివేశారని సయ్యద్ బీబీజాన్ ఆవేదన వ్యక్తం చేశారు. మాకు తగు న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడు కున్నారు. ఉన్న కాలువను తొలగించి నూతనంగా మరో కాలువను నిర్మించారని దాని కారణంగా ఆస్థలం కోల్పోయి నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్, కడప కార్పొరేషన్ కమిషనర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. వినతిపత్రాలు కూడా ఇచ్చినట్లు గుర్తు చేశారు. బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ మా ఇంటి హద్దులు మాకు చూపించాలని మున్సిపల్ అధికారులను కోరారు. అనవసరంగా మా ఇంటి పారిగోడను కూల్చి వేశారని బాధను వ్యక్తం చేశారు. తిరిగి తగు న్యాయం చేయాలని ఆమె జిల్లా అధికారులను వేడుకున్నారు.

## రైతులకు పెద్ద కరువు.... సీఎంకు చిన్న కరువు

– రైతు సంఘం నాయకులు మండిపాటు



రాయచోటి, నవంబరు 8, ప్రభాతవార్త

రాయలసీమలో కరువు విళయతాండవం చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిన్న కరువు అని చెప్పడం పట్ల అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాయచోటి పట్టణం రైతు సంఘం కార్యాలయంలో బుధవారం విలేకరు లతో మాట్లాడుతూ జిల్లాలో 30 మండలాలు ఉండగా 18 కరువు మండలాలు ప్రకటించి మిగతా మండలాల్లో కరువు లేదని చెప్పడం దారుణమన్నారు. అధికారపార్టీ నాయకులు ముఖ్యమంత్రి రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని ఎండిన పంటలను పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. సీఎం ఎన్ని బటన్లు నొక్కినా కరువు తీరపోదన్నారు. రైతులకు సబ్సిడీ ధరలతో ఎరువులు, విత్తనాలు పురుగు మందులు సరఫరా చేయాలన్నారు. ఉచిత కరెంటు ఇవ్వాలన్నారు. బిందు, తుంపర సేద్యానికి సంబంధించిన పరికరాలు అందించాలని కోరారు. రైతులు తీసుకున్న అన్ని రకాల రుణాలు మాఫీ చేసి తిరిగి పంట రుణాలు మంజూరు చేయాలని రంగారెడ్డి కోరారు. జిల్లా రైతు సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి గురువారం రాయ చోటి పట్టణానికి వస్తున్న సందర్భంగా కలసి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో రైతు సంఘం ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, గంగయ్య, రాము, కేశవ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు మా హక్కు...ప్రైవేటీకరణ కానివ్వం



కడప ఎడ్యుకేషన్, నవంబరు 8, ప్రభాతవార్త:

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని కడప నగరం మొత్తం విద్యా సంస్థలు బంద్ నిర్వహించి విశాఖ ఉక్కు కోసం 32 మంది బలిదానాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహారదీక్షలు వెయ్యి రోజులకు చేరుకొన్న నేపథ్యంలో దీక్షలకు మద్దతుగా బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలన్నీ బంద్‌ను స్వచ్ఛందంగా పాటించాయి. ఈ బంద్ విజయవంతంగా కడపలో నిర్వహించామని ప్రొగ్రేసీవ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్దన్ తెలిపారు. రాయలసీమకు కేంద్ర బిందువుగా ఉన్న కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తే వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభించడంతో పాటు వలసలు ఆగుతాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే విధంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగ యువత సత్తా ఏమిటో చూపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీఎస్‌యూ నాయకులు నాగేంద్ర, భాస్కర్, నరేష్, ఏఐవైఎల్ నాయకులు ఓబయ్య, జిల్లాకార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

## ఫిర్యాదులు, సలహాల కోసం డయల్ యువర్ డీఎం

మైదుకూరు నవంబర్ 8, ప్రభాతవార్త

మైదుకూరు ఏపీఎస్ ఆర్టీసీ డిపో నందు ఈ నెల 10వ తేదీ డైయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో డిపో మేనేజర్ కె. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సేవలు, ఫిర్యాదులు, సలహాలు సూచనల కొరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున ప్రయాణికులు 10వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్యలో 9959225781 నెంబర్ కు ఫోన్ చేసి తెలపగలరు,

## లర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం ప్రతి స్కూలులో పాటించాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 8, ప్రభాతవార్త



పిల్లలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి కడపలో కాంప్లెక్స్ స్థాయి రిసోర్స్ పర్సన్లకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి ప్రారంభించారు. వెనకబడిన పిల్లల స్థాయిని పెంపొందించాల్సిన ఆవశ్యకతను గురించి వివరించారు. గత సంవత్సరం నవంబరు నుంచి 10 జిల్లాలో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారు. దీనిని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు టీచర్ల కు మరొకసారి ట్రైనింగ్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్ఐపీ ప్రాజెక్టులో ప్రధానంగా సబ్జెక్టు బోధనా పీరియడ్లను రెండు భాగాలుగా ప్రాక్టీస్ పిరియడ్, ఎల్ఐపీ యొక్క ప్రత్యేకత ఈ ప్రాక్టీస్ పిరియడ్ ప్లిలలో చదవడం, రాయడం అర్థం చేసుకోవడం సంఖ్యాభావనలు అందరికీ వచ్చేటట్లుగా చేయడం, ఫండమెంటల్ న్యూమరసీ అండ్ లిటరసీ సాధిం చడం సొంత వాక్యాల నిర్మాణం, సృజనాత్మకత మొదలైనవాటిని సాధించారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ధనలక్ష్మి, స్టేట్ అబ్జర్వర్ హరిప్రసాద్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ వసంత, డీఆర్‌పీలు ఈ కార్యక్రమం లక్ష్యాలను వివరించారు.

## రైతాంగ సమస్యలపై కలెక్టరు కార్యాలయం ఎదుట మహాధర్నా

– అనంతరం కలెక్టరు గిరీష పీఎస్‌కు వినతిపత్రం అందజేత



రాయచోటి, నవంబరు 8, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో వర్షాధార పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో ఉన్న మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ్ వర్మ బీజేపీ కిసాన్ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జి వెంకటరామరాజు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర హార్టికల్చర్ కన్వీనర్ మనోహర్ గౌడ్‌లు ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా చిగురుపాటి కుమార స్వామిల ఉత్తర్వుల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కేంద్రాల వద్ద మహా ధర్నా చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరు కార్యా లయం ఎదుట రాయచోటి, రాజంపేట అసెంబ్లీ కన్వీనర్లు అరమాటి శివగంగారెడ్డి, రామ జగదీష్ స్వామిలతో కలిసి బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జయప్రకాష్, నారాయణ్ వర్మ, బీజేపీ కిసాన్ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జి వెంకటరామరాజు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర హార్టికల్చర్ కన్వీనర్ మనోహర్‌గౌడ్‌లు ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టరు గిరీషకు వినతిపత్రం సమర్పించారు. వర్షాభావ పరిస్థితుల దృష్టా నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## జిల్లా ఎస్పీని ఆశ్రయించిన ప్రేమ జంట

రాయచోటి, నవంబరు 8, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయంలోని దిశ పోలీసు స్టేషన్ రక్షణ కోసం ఓ ప్రేమ జంట ఆశ్రయించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం సరస్వతిపల్లి హరిజనవాడకు చెందిన మేకల వెంకటేశ్వరమ్మ బాలిపోగు సదాశివం రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. వారం రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి ప్రొద్దుటూరు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వివాహం చేసుకొని రక్షణ కోసం అన్నమయ్య జిల్లా ఎస్పీని ఆశ్రయించగా జిల్లా ఎస్పీ సీఎం పర్యటన బందోబస్తులో బిజీగా ఉండడం వల్ల దిశా పోలీసు స్టేషన్ సిబ్బంది ఇరువురి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి వారిని కలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కడప-బెంగళూరు రైల్వేలైన్‌పై సీఎం ప్రకటన చేయాలి: సీపీఐ




రాయచోటి, నవంబరు 8, ప్రభాతవార్త

కడప-బెంగళూరు రైల్వే లైన్‌పై రాష్ట్ర సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాత అసైన్‌మెంట్‌నే కొనసాగిస్తామని రాయచోటికి వస్తున్న సందర్భంగా ప్రకటన చేయాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డివంగత నేత మాజీ సీఎం డా.వైఎస్ఆర్ 2006-07లో దీనిని రూపకల్పన చేసి 2008-09 కేంద్ర బడ్జెట్ సమావేశాలలో రూ.వెయ్యి కోట్ల అంచనాలతో ఆమోదం పొందినది. ఆ ప్రభుత్వం పనులకు ఒప్పుకోవడం జరిగిందని తక్షణమే కడప - బెంగళూరు రైల్వేలైన్ పూర్తి చేయాలని డా.వైఎస్ఆర్ ఆదేశించారన్నారు. కానీ ప్రస్తుత సీఎం జగన్ ఆయన ఆశయాలను గాలికి వదిలేసి అలైన్‌మెంట్ మార్చి కడప జిల్లాలోని ముద్దనూరు అనంతపురం జిల్లాల ముదిగుబ్బ వరకు 82 కి.మీ పనులు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తవుతుందని కేంద్రానికి లేఖ రాయడం బాధాకరమన్నారు. ఇప్పుడైనా వెనకబడిన అన్నమయ్య జిల్లాకు రైల్వే లైన్‌తో పాటు జిల్లా అభివృద్ధి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాయచోటి పట్టణ నాయకులు నరసింహులు వెంకటరమణ పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ జయప్రదం

బ్రహ్మంగారిమఠం నవంబర్ 8, ప్రభాతవార్త



కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, విశా ఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీ జరిగిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను బ్రహ్మంగారిమఠం మండలంలో ప్రశాంతంగా బంద్ నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు కలివెల రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ముగ్గురు ముఖ్యమంత్రులు , మూడు శంకుస్థాపనలు ,నాలుగు పునాదులు వేశారు. కడప ఉక్కు పరిస్థితి అలాగే ఉంది. పార్లమెంటులో చట్టం చేసిన దానికి విలువ లేదని బిజెపి ప్రభుత్వం పట్టించుకున్న పాప అనుకోలేదు. నిధులు కేటాయించకుండా మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ఉత్తుత్తి హామీలు ఇచ్చి, ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మోసం చేస్తున్న పాలకులకు ఈసారి బంద్ ,ధర్నాలతో కాకుండా ఓట్లతో బుద్ధి చెప్తామని, ఇచ్చిన హామీలను అమలు చేయలేనప్పుడు హామీలు ఇవ్వడం ఎందుకని వారు ప్రశ్నిస్తూ, ఇంకా ఎన్నో ఆందోళనలు చేపడతామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు , నాయక్ ,అజయ్, కాశి, భరత్ భరత్ పాల్గొన్నారు.

## కరువుపై సీఎం జగన్ వ్యాఖ్యలు దారుణం

మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 8, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అనుకున్నంత కరువు లేదనడం దారుణమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ ఉమ్మడి జిల్లాల లో రైతులు వర్షాలు లేక అల్లాడిపోతున్నారని, వేసిన పంటలు వానలేక ఎండిపోతే, వేయాల్సిన పంటలు వానలు లేక రైతులకు వేసే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాని రైతుల కష్టాలు సీఎంకు తెలియవని విమర్శించారు. రైతులు ఎరువులు తెచ్చుకొని వర్షాల కోసం ఎదురు చూస్తున్నారని, ఆరు తడి పంటలకు కూడా నీరు ఇవ్వ లేని పరిస్థితులు వుంటే కరువు లేదని సీఎం జగన్ చెప్పటం దుర్మార్గమన్నారు. అధికారుల నివేదికల ఆధారంగా కరువు మండలాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్బి కీల ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంచామని అబద్దాలతో కాలం గడుపుతున్నారని రైతులకు చేసిన మేలు ఏమీ లేదని విమర్శించారు. చీప్ లిక్కర్ అమ్మి ప్రజల రక్తాన్ని తాగుతున్న ముఖ్యమంత్రి, ఎస్సీ, ఎస్టీ లు అన్నదమ్ములుగా అక్క చెల్లెలుగా చెప్పుకునే సీఎం వారికి ఏ న్యాయం చేశారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ ద్వారా చంద్రబాబు పాలనలో సబ్సిడీ రుణాలు అందిస్తే నేడు అది శూన్యం అన్నారు. సంక్షేమ పథకాల వలన ప్రజలు శాశ్వతంగా పేదలు గా మిగిలిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు తీవ్రత ఉన్నా మన జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించలేదని, త్వరలోనే కరువు ప్రాంతంగా ప్రకటించి వలసలు ఆపాలని, పనులు కల్పించాలని, ఉపాధి హామీ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా వాసిగా సీఎం ఉంటూ ఇక్కడి ప్రజలకు మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, నాయకులు గూడా మల్లిఖార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



చాపాడు నవంబర్ 8, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మండలంలోని కుచ్చు పాప గ్రామానికి చెందిన తెలిదేలా లక్ష్మీదేవికి ఐదు లక్షలు, రామసుబ్బమ్మ కొట్టాల గ్రామానికి చెందిన చింతకుంట వసుంధరకు 1,20000 రూపాయలను బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో చాపాడు మండల అధ్యక్షుడు లక్ష్మయ్య పాల్గొన్నారు.

## రసవత్తరంగా 3వ రోజు వృషభరాజుల బండలాగుడు పోటీలు



మైదుకూరు నవంబర్ 8, ప్రభాతవార్త

శ్రీ దిగంబర అవధూత కొండయ్యస్వామి 42వ జన్మదిన వేడుకల సంధర్భంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలల్లో ఓల్డ్ కేటగిరి విభాగంలో కె.వి బుల్స్ కుర్ర వెంకటేష్ యాదవ్ మైదుకూరు టౌన్ వైయస్సార్ కడప జిల్లా, 4428.03 అడుగులు లాగి 1వ బ్రహుమతి 40118 రూపాయలు సాధించారు, భూమిరెడ్డి వెంకట యోషిత్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి నగర్,ప్రొద్దుటూరు టౌన్, వైయస్సార్ కడప జిల్లా 4200 అడుగులు లాగి 2వ బ్రహుమతి 30118 రూపాయలు సాధించారు. మూలె ప్రసాద్ రెడ్డి, పోతిరెడ్డిపల్లె గ్రామం మైదుకూరు మండలం వైయస్సార్ కడప జిల్లా 4000అడుగులు లాగి బ్రహుమతి 20118 రూపాయలు సాధించారు. కేవీస్ అమరేశ్వర్ రెడ్డి, చిన్నకొమెర్ల గ్రామం, మైలవరం మండలం, వైయస్సార్ కడప జిల్లా 3917.09 అడుగులు లాగి 4వ బ్రహుమతి 10118 రూపాయలు సాధించారు, మూలె సూరారెడ్డి, పోతురెడ్డిపల్లె గ్రామం, మైదుకూరు మండలం, వైయస్సార్ కడప జిల్లా 3551 అడుగులు లాగి 5వ బ్రహుమతి 5118 రూపాయాలు పొందడం జరిగిందని సదాశివరెడ్డి, నారాయణస్వామి, చంద్రమోహన్ రెడ్డి తెలపడం జరిగింది.

## నేటి నుంచి పల్లెకు పోదాం కార్యక్రమం

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

మైదుకూరు నవంబర్ 8, ప్రభాతవార్త



మైదుకూరు మండలంలో నేటి నుండి నెల రోజుల పాటు రోజుకు ఒక సచివాలయ పరిధిలో జరిగే "పల్లెకు పోదాం" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగిందని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలొ ఆయన మాట్లాడుతూ సమావేశానికి సచివాలయ పరిధిలోని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది మరియు మండల అధికారులు మున్సిపల్ అధికారులు పాల్గొనడం జరుగుతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ అందరికీ అందుతున్నాయా లేదా ఇంకా ఎవరైనా అర్హత ఉండి అందనటు వంటి వారున్న వారి దగ్గర నుండి సమాచారం సేకరించి వారికి కూడా సంక్షేమ ఫలాలు అందే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని గడచినా నాలుగున్నర సంవత్సర కాలంలో జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ఏమేమి సంక్షేమ పథకాలు అందాయి అవన్నీ కూడా బోర్డు మీద ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. "రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి" అని ప్రజాభిప్రాయ సేకరణ, ప్రజల తీర్పు కోరుతూ గ్రామంలో ఇంటింటికి తిరిగి 2014లో చంద్రబాబు నాయుడు అమలు చేసిన పథకాల గురించి క్లుప్తముగా ప్రజలకు వివరించడం, అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి క్లుప్తముగా వివరించడం జరుగుతుందన్నారు.ఈ రెండు ప్రభుత్వాలల్లో ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వానికి 2024లొ మళ్లా పట్టం కట్టాలని ప్రజలను అడగాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి 2019 మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 95 శాతం నెరవేర్చాడని గుర్తు చేశారు. మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలొ వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ శెట్టిపల్లి నాగిరెడ్డి, మైదుకూరు పట్టణ అధ్యక్షుడు కేసి లింగన్న, గంగాధర్ రెడ్డి, చాపాడు ఎంపీపీ లక్ష్మయ్య, అన్నారం రామ్మోహన్ రెడ్డి, కూశెట్టి రాయుడు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికీ పైప్‌లైన్ నేచురల్ గ్యాస్

కడప నవంబర్ 9, ప్రభాతవార్త

ఎపి పి ప్రతమ్ కడప పట్టణంలో వివిధ ప్రాంతాలకు నేచురల్ గ్యాస్‌పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందని మేనేజర్ విజయమోహన్ బుధవారం ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు ఇప్పటికే ఆర్కే నగర్ రాజీవ్ పార్క్ ఏరియా, ఏపీహెచ్బి కాలనీ, ప్రకాష్ నగర్, యర్ర ముక్కపల్లి మొదలగు ప్రాంతాలలో 4000 గృహాలకు పైగా నిరంతరాయంగా సురక్షితంగా నేచురల్ గ్యాస్ సరఫరా చేస్తునామన్నారు. మార్చి చివరి నాటికి మరో 10000 గృహాలకు నేచురల్ గ్యాస్ అందుబాటులోకి తీసుకురావడానికి పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

డయల్ బిఫోర్ యు డిగ్

గ్యాస్ పైప్ లైన్ గుర్తించడానికి ఏజి పి ప్రతం ప్రతి 100 మీటర్లకు రూట్ మార్క్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఒకవేళ పైప్ లైన్ ఉన్న చోట తవ్వకాలు జరపాలంటే ముందస్తుగా ఏజి పి ప్రతం కాల్ సెంటర్ 1800 2021 999 కాల్ చేసి తగిన సూచనలు పాటించే పైప్ లైన్ డామేజ్ని నివారించి ప్రజలకు గ్యాస్ సరఫరాలో ఆటంకం కలగకుండా ఉండాలని కోరుతున్నారు. ఒకవేళ ఎవరైనా ముందస్తు అనుమతి లేకుండా తవ్వకాలు జరిపి గ్యాస్ లైన్ బిగ్ డ్యామేజ్ కి మయొ కారణమై ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేయడమైనదన్నారు.

## బిజెపి వైకాపాలు రాహు కేతువులుగా దాపురించాయి

డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 8, ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రాహు కేతువులుగా దాపరిచాయని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ప్రొద్దుటూరులో అసెంబ్లీ కన్వీనర్ పూల నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేశాన్ని అప్పుల భారత్ గా చేసిందన్నారు దేశంలో గత 13 మంది ప్రధానుల కాలంలో కేంద్ర ప్రభుత్వం 46 లక్షల కోట్లు అప్పు చేయగా 9 సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం 109 లక్షల కోట్లు అదనంగా అప్పు చేసిందని విమర్శించారు. వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ఎరువులు ధరలు సామాన్యు లకు అందుబాటులో లేవ న్నారు. కాంగ్రెస్ పాలనలో అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ముడి చమురు ధర 140 డాలర్లు ఉండగా దేశంలో లీటర్ డీజిల్ 50 రూపా యలకు లీటర్ పెట్రోల్ 70 రూపాయలన్నారు. మణిపూర్ సంఘ టనలో డబుల్ ఇంజన్ ట్రబుల్ ఇంజన్‌గా మారింది. కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టిందని, రాయలసీమ కు ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీకి తిలోదకాలు ఇచ్చిం దని, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ కు స్వస్తి పలికిందని. దుగ్గరాజపట్నం ఓడరేవును విస్మరించిందని, పోలవరం ప్రశ్నార్థకమయిందని, విజయవాడ విశాఖ మెట్రో రైలు ఉసే లేదన్నారు. విశాఖ కొత్త రైల్వే జోన్ లేదని, విశాఖ ఉక్కు కర్మాగాలని అమ్మకానికి పెట్టిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది కేవలం నాలుగు సంవత్సరాలలో 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని రుణాంధ్రప్రదేశ్గా మార్చిందని విమర్శిం చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాల కార్యక్రమం 6 లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాల మాఫీ. 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ సరఫరా ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6000 ఆర్థిక సహాయం సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు రాయలసీమ ఉత్త రాంధ్రకు బుందేల?ండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు పోలవరం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం రాజధానితో సహా విభజన చట్టంలో పేర్కొనబడి అపరితంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలో కరువు విలయతాండవం చేస్తూ ఉంటే ఒక్క మండలాన్ని కూడా కరువు మండలం గా ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. పునః పరిశీలన జరిపి జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి యుద్ధ ప్రాతిపాదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతియా కుమారి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం మహిళలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ జకరయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్ ప్రొద్దుటూరు అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనర్ సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కరువు ప్రాంతాల్లో వాటర్‌షెడ్ నిర్వహణపై పుస్తకం విడుదల



కడప నవంబర్ 8, ప్రభాతవార్త

రాయల సీమలో కరువు పీడితప్రాంతాల నుండి విముక్తి పొందడానికి వ్యవసాయ రంగాన్ని లాభసాటి చేయడంపై కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగం ఆచార్యులు టి. కిరణ్ కుమార్ కడప జిల్లా పై పుస్తకం విడుదల సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు రావడానికి ప్రకృతి వైపరీత్యాలు, సహజ వనరులు కాల క్రమేణా వివిధ వాతావరణ మార్పు ల వల్ల నేల నాణ్యత కోల్పోవడం భూమి క్షీణతకు గురికావడం వంటివి ఉత్పన్నం అవుతున్నాయని తద్వారా రైతులకు అధిక నష్టాలు కలుగుతున్నాయని తెలుపుతూ నేల కోతను తగ్గించడానికి, నీటి నిలువలు పెంచడానికి కాంటూర్ బండ్‌లు, చెక్ డాం వంటి సుస్థిరమైన వాటర్ షెడ్ నిర్వహణ పద్దతులు ప్రయోజనం అని తెలిపారు. ఈ పుస్తకం రాయడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. అమరనాథ్ రెడ్డి, విభాగ సిబ్బంది ఆచార్య టి. కిరణ్‌కుమార్‌ను అభినందించారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

వైవీయూ నవంబర్ 8, ప్రభాతవార్త

కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయొద్దని రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్ద బంద్‌లో బాగంగా ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో వైవియులో బంద్ నిర్వహించారాని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీ కో కన్వీనర్ ఎం.ఆర్.నాయక్‌లి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశబ్దం కు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న, ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యాయన్నారు. బ్రాహ్మని ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకస్తాపన చేసిన ప్రభుత్వం, తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శంకుస్థానలు, నిర్మాణం పూర్తి చేస్తామని హామిలు మాత్రం ఇస్తూ, చేస్తూ వస్తున్నాయని, చివరికి, తక్కువ సామర్థ్యం తో పరిశ్రమను పూర్తి చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం శంకస్తాపన చేసిందన్నారు. ఉక్కును బలి చేస్తున్నారని దీని తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ నాయకులు , మనోజ్,రాకేష్,మహేష్ పాల్గొన్నారు

# కలామ్స్ విజన్-2023 విజ్ఞాన మేళాను సద్వినియోగం చేసుకోండి



రామాపురం, నవంబరు 8, ప్రభాతవార్త:

కలామ్స్ విజన్-2023 జిల్లా స్థాయి సైనిఫికల్ ప్రాజెక్టు విజ్ఞాన మేళా కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉండే అన్ని హైస్కూలు విద్యార్థులు పాల్గొని ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్‌కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ పాఠశాలలో వైస్ ప్రిన్సిపల్ అఫ్రోజ్‌బేగంతో కలిసి వినయ్‌కుమార్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉండే ప్రైవేటు, కార్పొరేట్, ప్రభుత్వ విద్యార్థినీ విద్యార్థులు అందరూ తమ ప్రాజెక్టులను ప్రదర్శించవచ్చని పలుపునిచ్చారు. కలామ్స్ విజన్-2023లో రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం 6281453550, 9391932752 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, లక్ష్మీ, మునిర, నగేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రతి గడపకు చేరాలి

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

తంబళ్లపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధితో పాటు ఎమ్మెల్యేగా నేను చేపట్టిన అభివృద్ధి పనులను ప్రతి గడపకు చేరాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఎంపీడీవోలకు సూచించారు. బుధవారం ఆయన తంబళ్లపల్లెలో స్వగృహంలో ఆరు మండలాల ఎంపీడీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 14వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రతి సచివాలయంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల బుక్‌లెట్ విడుదల చేసి ప్రజలకు తెలియజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గడపలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందాయా లేదా అని క్షేత్రస్థాయిలో ప్రతి గడపలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సర్వేలు నిర్వహించి ఇంకా సమస్యలుంటే సత్వర పరిష్కారానికి పూర్తి సహకారం అందించాలన్నారు. గత 53 నెలల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి బుక్‌లెట్ ప్రతి గడపకు చేర్చి ఆయన ప్రజలకు చేసిన సేవలు వారికి అవగాహన కల్పించారు. ఈ సమీక్ష సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్‌తో పాటు మండల స్థాయి పలు శాఖల అధికారులు కచ్చితంగా హాజరై ఈ కార్యక్రమం నిర్వహించి తదుపరి గ్రామ స్థాయిలో ఈ కార్యక్రమం ముమ్మరంగా జరిగేలా చూడాలన్నారు. మండలాలలో ఎంతో అభివృద్ధి చేశామని చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించాల్సి ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తంబళ్లపల్లె ఎంపీడీవో సురేంద్రనాథ్‌తో పాటు ఆరు మండలాల ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

# రెండు ఆటోలు ఢీకొని 5 మందికి గాయాలు



సంబేపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని మోటకట్ల విద్యుత్తు సబ్ స్టేషన్ సమీపంలో బుధవారం రెండు ఆటోలు పరస్పరం ఢీకొన్న సంఘటనలలో ఐదు మందికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే రాయచోటి నుంచి సంబేపల్లె వైపు వెళ్తున్న ఆటో సంబేపల్లి నుంచి రాయచోటి వైపు వెళ్తున్న ఆటో ఢీకొనడంతో రమణమ్మ, గంగమ్మ, రాజా, ఆటో డ్రైవర్లు వెంకటరమణ, రెడ్డయ్యలకు గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట సుబ్బయ్య మృతి బాధాకరం

- ముక్కా సాయివికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం మంగళంపల్లి పంచాయతీకి చెందిన వెంకట సుబ్బయ్య ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుండేవారు. బుధవారం ఆయన ఆకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముక్కా సాయి వికాస్‌రెడ్డి వెంకట సుబ్బయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఎనివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి, సర్పంచ్ శ్రీధర్, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు.. రాయలసీమ హక్కు



వేంపల్లె, నవంబర్ 8, ప్రభాతవార్త ః

కడప ఉక్కు.. రాయలసీమ హక్కు అని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మం అన్నారు. కడప ఉక్కు పరిశ్రమ సాధనకై విశాఖ ఉద్యమానికి 1000 రోజులు పూర్తయిన నేపథ్యంలో బుధవారం విశాఖ ఉక్కు పరిరక్షణకై తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంటును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటు వారికి కారుచౌకగా అప్పగించాలని చూస్తోందని, దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా విశాఖ స్టీల్ ప్లాంటు లాభాల్లో నడుస్తున్నా.. స్టీల్ ప్లాంటును మేము నడపలేమంటూ కేంద్రం ఎందుకు చెబుతోందో అర్థం కావడం లేదన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఎప్పటి నుండో కోరుతున్నామని, అయితే గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశారని, అలాగే వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకసారి, రెండుసార్లు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేశారే కానీ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసిన పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాల్సిన వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం కేంద్రం దగ్గర చేతులు కట్టుకుని ఉండటం తగదన్నారు. అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠాలు నేర్పుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రఫీ, మహమ్మద్, గోపాల్, ఏఐవైఎఫ్ నాయకులు వెంకటరామిరెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగుకు ముందు విత్తనశుద్ధి ముఖ్యం

- జిల్లా వ్యవసాయాధికారి చంద్ర నాయక్



సంబేపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:

రైతులు పంట సాగుకు ముందు విత్తనశుద్ధి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్ తెలిపారు. బుధవారం నారాయణరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందితో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్‌లో వేరుశనగ విత్తనశుద్ధి చేసుకోవాలని తెలిపారు. వరి సాగులో దోమపోటు నివారణకు 2 మీటర్లకు తూర్పు, పడమర కాలిబాటలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వరికోత దశలో రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా గుర్తించి రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయశాఖ సిబ్బందికి తెలియజేశారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి పలు సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి కిశోర్ నాయక్, ఏఈఓ రెడ్డి, వెంకట్, రమణ, ఆర్బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు న్యాయసేవల దినోత్సవం

కడప లీగల్, నవంబరు 8, ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది నవంబరు 9వ తేదీన న్యాయ సేవల దినోత్సవం (లీగల్ సర్వీసెస్ డే) జరుపుకుంటామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి శ్రీదేవి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు ఎవరైనా వారి సమస్యలను అర్జీ రూపంలో సమర్పిస్తే వెంటనే సంబంధిత అధికారులకు పంపించి తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రీ లిటిగేషన్ కేసులు, జాతీయ లోక్ అదాలత్ గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రజలకు సేవలు అందిస్తున్నది. ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, లా విద్యార్థులు, గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించేలా వివిధ కార్యక్రమాలలో పాలుపంచుకోవడం విశేషం. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఐవీఆర్ఎస్ టెక్నాలజీ ద్వారా గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబరు 15100 మరయు ఎన్‌సీడబ్ల్యూ యొక్క మొబైల్ అప్లికేషన్ హెర్ లీగల్ గైడ్‌ని వర్చువల్ మోడ్ ద్వారా ఈనెల 9న ప్రారంభించడం జరుగుతుందన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం



గాలివీడు, నవంబర్ 8(ప్రభాతవార్త):

విశాఖ ఉక్కు, కడప ఉక్కు కర్మాగారం కోసం విద్యార్థి, యువజన సంఘాలు ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ బుధవారం గాలివీడులో విజయవంతమైనట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంను ప్రైవేట్ కంపెనీలకు అమ్మాలనుకొనే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్రమోదీ వెనక్కు తీసుకోవాలని అలాగే కడప ఉక్కు కర్మాగారంను త్వరితగతిన నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. చదువుకొని, ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, ఇక్కడే పరిశ్రమలు నిర్మించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో మీకు విద్యార్థులు, యువజనులు, మేధావులు, కార్మికులు బుద్ధి చెబుతారని వారు అన్నారు. ఈ బంద్‌కు సహకరించిన అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చిట్వేలి టౌన్ పరిధిలో విద్యుత్తు అంతరాయం

చిట్వేలి, నవంబరు 8 ప్రభాతవార్త

చిట్వేలి మెయిన్ సబ్‌స్టేషన్‌లో పాత క్లాంపులు మార్చడం, మర్మతుల కారణంగా గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్తు ఎఇ చలపతి బుధవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. చిట్వేలి సబ్‌స్టేషన్ పరిధిలోని దేవమాచుపల్లె, మైలపల్లె, చిట్వేలి టౌను, కె.కందులవారిపల్లె తదితర గ్రామాలకు ఈ అంతరాయం ఉంటుందన్నారు. ఇందుకు ప్రజలు గుర్తించి సహకరించాలని ఎఇ చలపతి కోరారు.

# ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



జమ్మలమడుగు, నవంబరు 8, ప్రభాతవార్త:

జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని ఆయన వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులతో బాధ్యతగా మెలగాలని అలాగే చికిత్స విషయంలో నిర్లక్ష్యం వహించరాదని డాక్టర్లకు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి మలికిరెడ్డి హనుమంతరెడ్డి, డైరెక్టర్లు సురేష్, నాగరాజు, సూపరింటెండెంట్ రఫీక్ పాషా, వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ డైరెక్టరుగా గంగాధర్ యాదవ్

వేంపల్లె, నవంబర్ 8, ప్రభాతవార్త ః



యాదవ సంక్షేమం, బీసీ కార్పొరేషన్ డైరెక్టరుగా వద్దారపు గంగాధర్‌యాదవ్‌ను నియమిస్తూ బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని తాళ్లపల్లెకు చెందిన వద్దారపు గంగాధర్‌యాదవ్ వైకాపాకు చేసిన సేవలను గుర్తించి యాదవ సంక్షేమం, బీసీ కార్పొరేషన్ డైరెక్టరుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదవి ఇచ్చారు. రెండేళ్ల పాటు డైరెక్టరు పదవి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ డైరెక్టరుగా పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మైనార్టి శాఖ మంత్రి అంజాద్‌బాష, కడప మేయర్ సురేష్‌బాబు, జడ్పీ ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర డైరెక్టరు పదవి రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని, బీసీల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు పదవి వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.

# కరువు ప్రాంతాల్లో వాటర్ షెడ్ నిర్వహణపై పుస్తకం విడుదల

కడప, నవంబరు 8, ప్రభాతవార్త:



రాయలసీమలో కరువు పీడితప్రాంతాల నుండి విముక్తి పొందడానికి వ్యవసాయ రంగాన్ని లాభసాటి చేయడంపై కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగం ఆచార్యులు టి. కిరణ్‌కుమార్ కడప జిల్లా పై పుస్తకం విడుదల. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు రావడానికి ప్రకృతి వైపరీత్యాలు, సహజ వనరులు కాల క్రమేణా వివిధ వాతావరణ మార్పుల వల్ల నేల నాణ్యత కోల్పోవడం భూమి క్షీణతకు గురికావడం వంటివి ఉత్పన్నం అవుతున్నాయని తద్వారా రైతులకు అధిక నష్టాలు కలుగుతున్నాయని తెలుపుతూ నేల కోతను తగ్గించడానికి, నీటి నిలువలు పెంచడానికి కాంటూర్ బండ్ లు, చెక్ డాం వంటి సుస్థిరమైన వాటర్ షెడ్ నిర్వహణ పద్ధతులు ప్రయోజనం అని తెలిపారు. ఈ పుస్తకం రాయడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపాల్ డాక్టర్ వి. ఎస్. ఎస్. మూర్తి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. అమరనాథ్ రెడ్డి, విభాగ సిబ్బంది ఆచార్య టి. కిరణ్ కుమార్ ను అభినందించారు.

# రాజుకుంటలో జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం

చిట్వేలి, నవంబరు 8 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని రాజుకుంట గ్రామంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అధ్యక్షతన 'జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి తెలియపరిచారు. ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ కోరారు.

# జెఎన్‌టియు అంతర్ విశ్వ విద్యాలయాల బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక



రాజంపేట అర్బన్, నవంబరు 8 ప్రభాతవార్త

అనంతపురం జెఎన్‌టియు యూనివర్శిటి అంతర్ విశ్వవిద్యాలయాల బాల్‌బ్యాడ్మింటన్ ఎంపికను బుధవారం స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగాయి. బాల్‌బ్యాడ్మింటన్ పోటీల అనంతరం జెఎన్‌టియు పరిధిలో క్రీడాకారుల ఎంపికను యూనివర్శిటి స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి జోగిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎటిఐఎస్ వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో అంతర్ విశ్వవిద్యాలయాల పరిధిలో పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు బి.గోపినాథ్, కె.మహేష్, ఎస్.సద్దాం తదితరులు పాల్గొన్నారు.

**మహిళల జట్టు:-** ఆర్.భార్గవి(కెఎస్ఆర్ఎం), సి.సాయిసంధ్య(ఎన్‌బికెఆర్), సిహెచ్ అశ్విని(జిఐఎస్‌టి), జి.గ్రాసీ(జెఎన్‌టియు), జి.వందన(జెఎన్‌టియు), కె.కుల్‌సుంభీ, ఎన్.మనీషా(జిఆర్‌పి), ఎ.దివ్యా(ఎన్‌బికెఆర్), కె.కశికల్యాణి(ఎస్ఆర్‌సి), కె.భవిత(ఎఐటిఎస్) బాల్‌బ్యాడ్మింటన్(మెస్),

**పురుషుల జట్టు ః-** బి.హరి(ఎఐటిఎస్), కె.నారాయణరెడ్డి(ఎస్ఆర్) ఎం.పవన్(సిబిఐటి) పి.ఉదయ్‌కిరణ్(ఎస్ఆర్) బి.మనోహర్‌రెడ్డి(ఎన్‌బికెఆర్), ఎం.పూర్ణఅశోక్, జిఐఎస్‌టి, జడ్.సంతోష్, ఎస్ఆర్ఐటి, ఎన్.భరత్‌కుమార్‌రెడ్డి(ఎన్‌బికెఆర్) బి.అశోక్‌కుమార్(ఆర్‌జిఎం), బి.జశ్వంత్‌రాయల్(ఎఐటిఎస్).

# 20 కుటుంబాలు తెదేపాలో చేరిక



జమ్మలమడుగు, నవంబరు 8, ప్రభాతవార్త:

జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో పెద్దముడియం మండలం మేడిదిన్నె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బుధవారం తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి సమక్షంలో వారిని తెదేపాలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. తెదేపా నాయకులకు వెన్నంటే ఉంటానని పాత కొత్త కలయికలతో రాబోయే 2024 ఎన్నికల్లో తెదేపా జెంగా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రుషికేశవరెడ్డి, వెంకటేష్, పెద్దయ్య, సురేంద్రబాబు, పాపన్న, చిన్న పెద్దయ్య, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పార్టీలో చేరారు. చిన్న పశువుల శ్రీనివాసులురెడ్డి, భూసిరెడ్డి, శ్రీనివాసులు, రాజు, వల్లీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుకాణాదారులు నిబంధనలు పాటించాలి

దువ్వూరు, నవంబరు 8, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో టపాసుల దుకాణాలకు లైసెన్సులు పొందిన వారు నిబంధనలు పాటించాలని తహసీల్దారు రమాకుమారి అన్నారు. దువ్వూరులో ముగ్గురు వ్యాపారులు టపాసులు విక్రయించుకునేందుకు లైసెన్సు పొందారని వారు రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖాధికారుల నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. దుకాణాల వద్ద ఇసుక, నీరు ఉంచుకోవాలన్నారు. విద్యుత్తు వైర్లు దూరంగా ఉండాలన్నారు. టపాసులు విక్రయించే సమయంలో వినియోగదారులకు రసీదులు కూడా ఇవ్వాలన్నారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:

కడపలో ఉక్కు ఫ్యాక్టరీ పూర్తి చేసి విశాఖపట్నంలో ఉన్న ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలని సీపీఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం లక్కిరెడ్డిపల్లె బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు సామూహికంగా మూసివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రజల హక్కు అన్న నినాదాలు చేస్తూ ముందుకు సాగుతామని ఈ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే కడపలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంపై చర్చకు టీడీపీ సిద్ధమా

- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గంలో తెదేపా చేసిన అభివృద్ధి, సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమానికి తాము సిద్ధంగా ఉన్నామని తెదేపా సిద్ధంగా ఉందా అని రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. వైసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. 2014లో మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయని చంద్రబాబు 2024లో అమలు చేస్తారని ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. 2019లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. చంద్రబాబు హయాంలో 34128 ఉద్యోగాలు భర్తీ చేయగా జగన్‌రెడ్డి హయాంలో రెండున్నరలక్షల ఉద్యోగాలు, రెగ్యులర్ చేసిన వారితో కలిసి 5లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. తెదేపా హయాంలో పరిశ్రమల విషయానికొస్తే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపిన ప్రకారం 22వ స్థానంలో ఉండగా జగన్ ప్రభుత్వం హయాంలో 2వ స్థానంలో ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి 2019 వరకు ఐదు ఓడరేవులు, 5 హార్బర్లు, 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత 4 ఓడరేవులు, 10 హార్బర్‌లు, 3 ఎయిర్‌పోర్టులు, 17 కొత్త మెడికల్ కాలేజీలు, కొత్తగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో, వైఎస్ఆర్‌సీపీ మేనిఫెస్టోల తో ప్రజల అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. ఎందుకు వై నాట్ 175 చేసి చూపిస్తామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 8399 మంది రైతులకు రైతు భరోసా

దువ్వూరు, నవంబరు 8, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో ఉన్న 8399 మంది రైతులకు పీఎం కిసాన్ రైతు భరోసా నిధులు విడుదలైనట్లు మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రబీ సీజన్‌లో పంట సాగు చేసుకునేందుకు ఈ నిధులు కొంత మేర లబ్ధి చేకూరుతాయని ప్రభుత్వం ఏటా రూ.13500 పీఎం కిసాన్ రైతు భరోసా నిధులు విడుదల చేస్తుంది. అందులో భాగంగా రూ.4వేలు రైతుల ఖాతాలో జమ అవుతుందన్నారు. 1, 2 రోజుల్లో రూ.2వేలు, వారం తరువాత మరో రూ.2వేలు రైతుల ఖాతాలో నేరుగా జమ అవుతాయన్నారు. గ్రామాల వారీగా దువ్వూరులో 1340 మంది, చింతకుంటలో 1027, మాచనపల్లెలో 858, జిల్లెళ్లలో 737, గుడిపాడులో 702 మంది రైతులకు అలాగే మిగతా గ్రామాల్లోని రైతులకు రైతు భరోసా నిధులు కేటాయించారన్నారు. పూర్తిగా వారం లోపు రైతుల ఖాతాలో ఈ నిధులు జమ అవుతున్నట్లు తెలిపారు.

# మంగంపేట పునరావాస గ్రామాల అభివృద్ధికి సహకరించండి

- ఎండీ వెంకటరెడ్డితో గ్రామస్థుల చర్చలు



ఓబులవారిపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:

మంగంపేట పునరావాస గ్రామాల అభివృద్ధికి సహకరించి ఇళ్లకు పరిహారం, ప్యాకేజీలకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని అలాగే గ్రామ సమస్యలు కూడా పరిష్కరించాలని బుధవారం విజయవాడ ఏపీఎండీసీ కార్యాలయం ఎండీ బీజీ వెంకటరెడ్డితో మంగంపేట గ్రామస్థులు, వైసీపీ నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, దేవకుమార్‌రెడ్డిలు పలు సమస్యలపై ఎండీతో చర్చించారు. ఆయన సానుకూలంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. త్వరలో ఇళ్లకు సంబంధించిన పరిహారం కూడా మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంగంపేట స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ఒక చక్కటి ఆరోగ్య కార్యక్రమం



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 8 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో బుధవారం రెండో వార్డులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో చక్కటి వైద్య అవకాశాన్ని ఇచ్చిందని రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని రెండో వార్డు నందు ఉపసర్పంచ్ తోట శివసాయి ఆధ్వర్యంలో చక్కటి జగనన్న ఆరోగ్య వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తోట శివసాయి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇలాంటి వైద్య అవకాశాన్ని ఏర్పాటు చేయడం అత్యంత గొప్ప విషయమని ఆయన అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు ప్రాంతంలో జగనన్న సురక్ష కార్యక్రమం వైభవంగా జరుగుతున్నదని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఎంపి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ఏర్పాటు చేసి సుఖసంతోషాలతో వైద్యం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రమేష్, నాగేంద్ర, కరిముల్లా, చందు, ఎంపిటిసి, సర్పంచ్ బుడిగి శివయ్య, డాక్టర్ రమేష్, సందీప్, ఆయేషాతో పాటు కంటి వైద్యనిపుణులు పోలిచెర్ల ఓబులేశు తదితరులు పాల్గొన్నారు.

